


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

బుధవారం 19 నవంబర్ 2025 పేజీలు 06


### మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయి

# పురస్కారం



**మంచిర్యాల ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్ :**

జల శక్తి మంత్రిత్వ శాఖకు చెందిన జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్‌డీ అండ్ జీఆర్) 2024వ సంవత్సరానికి గాను జాతీయ స్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా దేశ రాజధాని న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ ప్లీనరీ హాల్‌లో మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మంచిర్యాల జిల్లా తరపున జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్,నల్గొండ, మంచిర్యాల జిల్లాలు జాతీయస్థాయిలో మొదటి 3 స్థానాలు సాధించాయి. జల్ సంచాయి - జన్ భాగిదారి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం 5 లక్షల 20 వేల 362 పనులను పూర్తి చేసి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకును సాధించింది. మొదటి కేటగిరిలో మంచిర్యాల జిల్లా అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది. కేంద్ర జలశక్తి శాఖ జాతీయ 6వ జల పురస్కారాలలో సంయుక్త విజేతలు సహా 46 విజేతలను ప్రకటించింది. ఈ పురస్కారాలనుఅత్యుత్తమ రాష్ట్రం,

మిగితా2లో

### జల్ చంచాయ్ జన్ భాగీదారిలో

# జిల్లాకు జాతీయ స్థాయి గుర్తింపు



2లో


# నిర్మల్ జిల్లాకు

### జల సంచాయ్-జన్ భాగీదారి అవార్డు

- న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- జాతీయస్థాయిలో విరాజిల్లిన నిర్మల్ జిల్లా ఖ్యాతి
- అవార్డు లభించడం పై సంతోషం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,నవంబర్18,సూర్య మేజర్ న్యూస్ :**

మరోసారి జాతీయ వేదికపై నిర్మల్ జిల్లా ఖ్యాతి విరాజిల్లింది. నిర్మల్ జిల్లాకు జల అవార్డుల్లో భాగంగా, జల సంచాయి-జన్ భాగీదారి అవార్డు లభించింది. మంగళవారం, కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల



మీదుగా ఈ అవార్డును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వీకరించారు. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికయ్యింది. అవార్డు లభించడంపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పందిస్తూ, జిల్లాకు జలసంచాయ్-జన్ బాగీదారి అవార్డు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల సమిష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతో ఈ ఘన సాధ్యమైందని స్పష్టం చేశారు. అవార్డు రావడానికి కృషిచేసిన అధికారులకు, సహకారాన్ని అందించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు వీరందరికీ చెందుతుందని తెలిపారు.అవార్డు స్వీకరించిన వారిలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో పాటు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి ఉన్నారు.నిర్మల్ జిల్లాకు జల సంచాయ్-జన భాగీదారి అవార్డు లభించడంపై అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. అవార్డు స్వీకరించిన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# యువజన ఉత్సవాలలో

## జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

యువజన ఉత్సవాలలో జిల్లాలు ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆదివాసీ భవన్ లో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి యువజన కళాకారుల ఎంపిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ యువజన ఉత్సవాలలో భాగంగా జిల్లా స్థాయిలో యువజన కళాకారులు, జానపద నృత్యం, జానపద పాటలు, ఉపన్యాస వకృత్వం వంటి ప్రదర్శనల ద్వారా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడం ద్వారా తమలోని ప్రతిభను వెలికి తీయడానికి పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తమలోని కళా నైపుణ్యాన్ని, ప్రతిభను బాహ్య ప్రపంచానికి తెలియ పరచడం కొరకు ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగపడతాయని, జిల్లా స్థాయిలో ఎంపికైన కళాకారులు రాష్ట్ర స్థాయిలో, ఆ తర్వాత జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. జిల్లాలో కళాకారులకు కొదువలేదని, జిల్లా యంత్రాంగం కళాకారులను ఎల్లప్పుడు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, యువజన సంఘాల ప్రతినిధులు, కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల

# సమస్యల పరిష్కారానికి చర్యలు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని కాగజ్ నగర్ లో గల ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలో సమస్యల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన



మేనేజ్మెంట్ కమిటీ సమావేశంలో విద్యాశాఖ, ఇంజనీరింగ్, వైద్య, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, గురుకుల ప్రిన్సిపాళ్ళు, పేరెంట్స్ కమిటీ సభ్యులతో కాగజ్ నగర్ పట్టణంలోని ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

( మిగితా..2లో)

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీలు

**లోకేశ్వరం,నవంబర్18,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ మంగళవారం పలు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేశారు.లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు తీరును పరిశీలించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గల వసతులను చూశారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేస్తూ, సంబంధిత రిజిస్టర్లు అన్నింటినీ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. మన్మద్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, అధికారులకు పలు కూలీలకు సూచనలు చేశారు.అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, రిజిస్టర్లను తనిఖీ చేశారు. అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి, ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు.



# అభివృద్ధిని ఓర్వలేకనే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల తప్పుడు ఆరోపణలు

▶ ఎమ్మెల్యే, టౌన్ ప్రెసిడెంట్ ల జోలికి వస్తే ఊరుకునేది లేదు ▶కాంగ్రెస్ పార్టీ నాయకుల స్పష్టీకరణ

**బెల్లంపల్లి, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి నియోజకవర్గాన్ని బెల్లంపల్లి పట్టణాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్ని విధాల అభివృద్ధికి కృషి




చేస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జమ్మికుంట విజయకుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నెల్లి రమేష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భూక్య రాము నాయక్, కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ఖాజా పాషా లు మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి కౌన్సిలర్ గా గెలిచిన బత్తుల సుదర్శన్ అప్పుడు బీఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయి పట్టణ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పనిచేసిన సుదర్శన్ పట్టణ అభివృద్ధిని ఎందుకు పట్టించుకోలేదన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్ల వెడల్పు వంటి కార్యక్రమాలు చేస్తుండగా, జీర్ణించుకోలేని సుదర్శన్ ఎమ్మెల్యే పైనే కాకుండా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య పై అర్ధరహితమైన ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం కొరకు, నియోజకవర్గంలోని అన్ని మండలాల అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్ని పార్టీలు కులాలు, మతాలకతీతంగా అభివృద్ధి కొరకు పనిచేస్తున్నారని వారు తెలిపారు. ఎవరికీ ఏ ఆపద వచ్చినా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి సహకరిస్తున్నారన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యాల ఏమాజీ తాను న్యాయవాది ననే అహంకారంతో తండ్రి వయసు ఉన్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను అమర్యాదగా మాట్లాడుతూ, అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పై విమర్శలు చేయడం, బురద చల్లడం అమానుషమన్నారు. అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు బీఆర్ఎస్,బీజేపీ పార్టీల నాయకులు సహకరించాలని వారు హితవు పలికారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం విషయంలో పట్టణ అధ్యక్షుడు ముచెర్ల మల్లయ్య లబ్ధిదారుని వద్ద రూ.,50వేల డబ్బులు తీసుకుంటున్నారని మల్లయ్య తాగుబోతు అని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. చేసిన ఆరోపణల విషయంపై ఏవైనా ఆధారాలు ఉంటే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ప్రజల ముందుకు రావాలని బత్తుల సుదర్శన్, ఏమాజీ కి సవాల్ విసిరారు. రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన టీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని ఈ విషయంలో సుదర్శన్ సోయి లేదా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ బీజేపీ నాయకులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ పై పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య పై, కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని పరువు నష్టం దావా వేసి వారిని రోడ్డుకీడుస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు నీలి కృష్ణ, ముగురుం కన్నయ్య, కాంగ్రెస్ నాయకులు రేగుంట రాజలింగు, మేకల శ్రీనివాస్, శివశంకర్, జక్కుల శ్రీధర్,అల్లం కిషన్, ఆసిఫ్, గొడుగు రఘు, శనిగల శంకర్,మీర్జా ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయి పురస్కారం

మొదటి పేజీ తరువాయి...

అత్యుత్తమ జిల్లా, అత్యుత్తమ గ్రామ పంచాయతీ, అత్యుత్తమ పట్టణ స్థానిక సంస్థ, అత్యుత్తమ పాఠశాల / కళాశాల, అత్యుత్తమ పరిశ్రమ, అత్యుత్తమ జల వినియోగదారు సంఘం, అత్యుత్తమ సంస్థ (పాఠశాల / కళాశాల కాకుండా) అత్యుత్తమ పౌర సంఘంతో పాటు జల రంగంలో అత్యుత్తమ వ్యక్తి అనే కేటగిరీలు ఉన్నాయి. ప్రతి పురస్కార విజేతకూ ప్రశంసపత్రం, ట్రోఫీతో పాటు కొన్ని కేటగిరీల్లో నగదు బహుమతులను అందజేశారు. జాతీయ సంపదగా పరిగణిస్తూ నీటి వనరుల్ని అభివృద్ధి చేయడం, సంరక్షించడంతో పాటు సమర్థంగా నిర్వహించడానికి అవసరమైన విధాన ప్రణాళికను సిద్ధం చేసి, ఆయా కార్యక్రమాలను అమలు పరిచే బాధ్యతను జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఒక కేంద్ర శాఖను ఏర్పాటు చేసి అప్పగించారు. నీటి నిర్వహణ, జల సంరక్షణల విషయంలో జాతీయ స్థాయిలో చైతన్యాన్ని పెంపొందింపచేయడానికి ప్రధాన మంత్రి మార్గదర్శకత్వంలో జల శక్తి శాఖ ఒక విస్తృత ఉద్యమాన్ని కొనసాగిస్తుంది. ఈ దృష్టి కోణానికి అనుగుణంగా, ప్రజల్లో నీటి ప్రాధాన్యం గురించి అవగాహనను పెంచడానికీ, నీటిని ఉపయోగించుకోవడంలో అత్యుత్తమ పద్ధతులను అనుసరించేలా వారిని ప్రోత్సహించడానికీ జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్‌డీ అండ్ జీఆర్) జాతీయ జల పురస్కారాలను ఇవ్వడాన్ని 2018లో మొదలుపెట్టింది. 2వ, 3వ, 4వ, 5వ జాతీయ జల పురస్కారాలను వరుసగా 2019, 2020, 2022, 2023 సంవత్సరాలలో అందించారు. హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ)కు చెందిన రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్‌లో 2024 అక్టోబరు 23న 2024 సంవత్సర 6వ జాతీయ జల పురస్కారాల (ఎన్‌డబ్ల్యూఏ) ప్రక్రియను ప్రారంభించగా 751 దరఖాస్తులు వచ్చాయి. న్యాయ నిర్ణేతల సంఘం దరఖాస్తుల పరిశీలన, మూల్యాంకనం పూర్తి చేశారు. ఎంపిక చేసిన దరఖాస్తులకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలనను కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)తో కలిసి కేంద్ర భూగర్భ జల మండలి (సీజీడబ్ల్యూబీ) పూర్తి చేసింది. ఈ క్షేత్ర స్థాయి నివేదికలను ఆధారం చేసుకొని, సంయుక్త విజేతలు సహా మొత్తం 46 విజేతలను 2024 సంవత్సరానికి గాను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్, జల శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి, జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్‌డీ అండ్ జీఆర్) కార్యదర్శి వి.ఎల్. కాంతా రావు, తాగునీరు, పారిశుధ్య విభాగం కార్యదర్శి అశోక్ కె.కె.మీనా,జల శక్తి శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జల్ చంచాయ్ జన్ భాగీదారిలో

## జిల్లాకు జాతీయ స్థాయి గుర్తింపు

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో జల సంరక్షణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినందుకు గుర్తింపుగా, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల్ చంచాయ్ – జన్ భాగీదారీ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా సౌత్ జోన్‌లో మొదటి స్థానం సాధించింది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుతో పాటు రూ. 2 కోట్ల నగదు ప్రోత్సాహాన్ని కేంద్రం ప్రకటించింది. ఈ సందర్భంగా కేంద్ర జనశక్తి మంత్రిత్వశాఖ 2025 సెప్టెంబర్ 26న సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది ఈరోజు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.జిల్లాకు లభించిన ఈ జాతీయ స్థాయి గుర్తింపు పట్ల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల సమస్యల పరిష్కారానికి చర్యలు - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని కాగజ్ నగర్ లో ఏర్పాటుచేసిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో 455 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యాలయానికి ప్రహరీ కూడా నిర్మాణం, బోధన, బోధనేతర సిబ్బంది, మెస్ వర్కర్ల నియామకానికి సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గురుకుల విద్యాలయానికి రహదారి సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, నిర్వహణ కమిటీ విద్యాలయ నిర్వహణపై దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆదెపు భాస్కర్, విద్యాలయ ప్రిన్సిపల్ కనకవర్మ, స్టూడెంట్ కౌన్సిలర్ ఇంద్ర కుమార్, పేరెంట్స్ కమిటీ సభ్యులు సత్యనారాయణ, సునీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**జన్నారం, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలో మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని ఇంధన్ పల్లి గ్రామంలో ఊర చెరువులో చేపలను విడుదల చేశారు. అనంతరం ఎంపీడీవో



కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన వారికి మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. పొనకల్, దేవునిగూడ, రేండ్లగూడ, మొర్రిగూడ గ్రామాలలో ఐకెపి, సిసి, డీసీఎంఎస్, పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కామన్ పల్లి నుంచి టీజీ పల్లె వరకు నిర్మించనున్న రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బొజ్జు పటేల్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యం దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, ఇందులో ఎలాంటి తూకల్లో మోసం ఉండదని అన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని, ఆడపడుచుల పెళ్లిళ్లకు ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయల చెక్కును అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఏపీవో జలంధర్, ఐకెపి ఏపీఎం లలిత కుమారి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజా ఫర్ అలీ ఖాన్, కాంగ్రెస్ నాయకులు అల్లం రవి, దుర్గం లక్ష్మీనారాయణ, ఫసియుల్లా, గుర్రం మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, ముత్యం సతీష్, దమల్ల రమేష్, మామిడిపల్లి ఇందయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ధర్మయుద్ధ బహిరంగ సభ విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**సిరికొండ, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

లంబాడాలను ఎస్.టి జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 23న ఉట్నూర్ ఎంపీడీఓ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న "ఆదివాసీల ధర్మయుద్ధ భారీ బహిరంగ సభ" విజయవంతం కావాలని కోరుతూ రిమ్మ గ్రామంలో మంగళవారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. రిమ్మ సర్మేడి తొడసం అమృత్‌రావ్, సిడం శంకర్ పటేల్, మర్సకోల అమృత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పెందూర్ దాదిరావ్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా లంబాడాలు ఎస్.టి జాబితాలో కొనసాగుతూ ఆదివాసీల రిజర్వేషన్లు, విద్య, వైద్యం, ఉద్యోగాలు, అభివృద్ధి సంక్షేమ పథకాలన్నింటినీ అన్యాయంగా వినియోగిస్తున్నారని దీంతో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటం పూర్తిగా న్యాయపోరాటమని, రాజకీయాలకు అతీతంగా ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ఉద్యోగ%-%ఉపాధ్యాయ సంఘాలు సహా అన్ని వర్గాల ప్రజలు నవంబర్ 23న జరిగే బహిరంగ సభలో భారీగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ సిరికొండ మండల అధ్యక్షులు కొమురం యాదోరావ్, మాజీ సర్పంచ్ పెందోర్ అన్సిల్ కుమార్, మాజీ ఎంపీపీ పెందోర్ అమృత్‌రావ్, ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు పెందోర్ మహేందర్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు కొమురం జైతు, తుడుందెబ్బ నార్నూర్ మండల ఉపాధ్యక్షులు మెస్రం మోతిరాం, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నార్నూర్ మండల అధ్యక్షులు పూసం ఇత్రు, తొడసం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత వారోత్సవాల విజేతలకు బహుమతులు ప్రధానం

**కాసిపేట, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

బొగ్గు నాణ్యత వారోత్సవాలలో భాగంగా ఉద్యోగులకు నాణ్యత పై అవగాహన పెంపొందించేందుకు కాసిపేట మొదటి గనిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఎర్రవెల్లి శంకర్ మొదటి బహుమతి,బాలకిషన్ రెండవ బహుమతి,సంతోష్ మూడవ బహుమతులను గెలుచుకున్నారు. కార్యక్రమంలో గని మేనేజర్ సతీష్,దాగం మల్లేష్, మీనుగు లక్ష్మీనారాయణ, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 19 నవంబర్ 2025

## 23న చలో ఉట్నూర్ బహిరంగ
# సభను విజయవంతం చేయండి

**లక్షెట్టిపేట, నవంబర్18, సూర్య మేజర్ న్యూస్ :**

లంబాడలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్ తో ఈ నెల 23న చలో ఉట్నూర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి సంఘాల నాయకులు కోరారు. మంగళవారం లక్షెట్టిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసీ బచావో లంబాడా హటావో అనే ప్రధాన నినాదంతో గత 30 సంవత్సరాల నుండి



పోరాటం చేస్తున్నామన్నారు. వలస వచ్చిన లంబాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలనే ఏకైక డిమాండ్ తో ఈ నెల నవంబర్ 23న ఉట్నూర్ కేంద్రంగా ఎంపీడీఓ గ్రౌండ్ లో ధర్మయుద్ధం పేరిట ఆదివాసిల భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు అన్ని ఆదివాసీల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సభకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు సూర్ పటేల్, మండల ఆదివాసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు మెస్రం ఛత్రు, తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి గుర్రాల శంకరయ్య, సాంస్కృతిక కార్యదర్శి బద్ది ధర్మయ్య, నాయకులు తొడప అచ్యుత్ రావు, కుర్సింగే విజయ్ కుమార్, కుర్సింగే రాము, బద్ది శ్రీనివాస్, ఆత్రం లింగా రావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ విజేతగా హర్షిణి

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలానికి చెందిన ఆత్రం హర్షిణి జాతీయ హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచింది. హర్షిణి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాలోని రౌర్కెలా భీర్సా ముండా అథ్లెటిక్స్ స్టేడియంలో జరిగిన ఈఎంఆర్ఎస్ జాతీయస్థాయి క్రీడల్లో తెలంగాణకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్




దక్కింది. హ్యాండ్‌బాల్ విభాగంలో ఉట్నూర్ ఈఎంఆర్ఎస్ మొదటి సంవత్సరం విద్యార్థిని, తిర్యాణి మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన ఆత్రం సంతోష్ - వెంకటమ్మ దంపతుల కుమార్తె హర్షిణి (అమ్ములు) రాష్ట్ర జట్టు తరపున ప్రదర్శన కనబర్చి మొదటి బహుమతి సాధించింది. ఈ పతకాన్ని ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ చేతుల మీదుగా స్వీకరించడం గర్వకారణంగా మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## సింగరేణి డిస్మిస్ కార్మికుల
# చలో హైదరాబాద్ పోస్టర్ విడుదల
## - అధ్యక్షులు గుంపుల సారయ్య

**శ్రీరాంపూర్, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

డిస్మిస్ కార్మికుల సంఘం చలో హైదరాబాద్ పోస్టర్ విడుదల సింగరేణి డిస్మిస్ కార్మికులకు తెలియజేయునది ఏమనగా ఈనెల 24 తేదీ సోమవారం నాడు కాగజ్నగర్ ఎక్స్ప్రెస్ కు బయలుదేరి హైదరాబాదుకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హైదరాబాద్ జరగబోయే 25 తారీఖు మంగళవారం నాడు రౌండ్ టేబుల్ సమావేశానికి డిస్మిస్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మన ఉద్యోగాల కోసం మన హక్కుల కోసం ముందు ఉంటారని ఆశిస్తూ అందరికీ పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమానికి డిస్మిస్ కార్మికుల అధ్యక్షుడు గుంపుల సారయ్య జనరల్ సెక్రటరీ సానిగారపు నారాయణ చంద్ర శేఖర్ బండారి రాజేశం రామగిరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.






# డిజిటల్ లెర్నింగ్‌పై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం
## - ఎంఈఓ వాసాల ప్రభాకర్

**కాగజ్‌నగర్, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్‌నగర్ డివిజన్‌కు చెందిన ఇంగ్లిష్ మరియు సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల కోసం ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ (క్లాసు 6 నుండి 9వ తరగతి వరకు) ఒకరోజు ఇన్ సర్వీస్ ట్రైనింగ్ మంగళవారం కాగజ్నగర్ పట్టణంలోని ఫాతిమా కన్వెంట్ హైస్కూల్‌లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మొత్తం 140 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా డి సి ఈ బి సెక్రటరీ పి జి హెచ్ ఎం హనుమంతరావు మాట్లాడుతూ, రిసోర్స్ పర్సన్స్ వివరిస్తున్న అంశాలను శ్రద్ధగా అర్థం చేసుకుని పాఠశాల స్థాయిలో అమలు చేస్తే విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలు పెంపొందుతాయి అని సూచించారు. మరొక ముఖ్య అతిథి అయిన జిల్లా సైన్స్ ఆఫీసర్ మరియు కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ కటికం మధుకర్ మాట్లాడుతూ, డిజిటల్ లెర్నింగ్ ప్రస్తుత విద్యా వ్యవస్థలో ఎంతో కీలకం. ఉపాధ్యాయులు డిజిటల్ సాధనాలను మరింతగా వినియోగించి విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలి అని పేర్కొన్నారు. కోర్సు డైరెక్టర్‌గా వ్యవహరించిన వాసాల ప్రభాకర్, కాగజ్నగర్ మండల విద్యాశాఖ అధికారి, కాగజ్‌నగర్, ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు సంపాదించిన జ్ఞానం, నైపుణ్యాల్ని పాఠశాలల్లో అమలు చేస్తే విద్యార్థులలో డిజిటల్ లర్నింగ్స్ వలన అనేక నూతన విషయాలను చాలా సులభంగా తక్కువ సమయంలో అవగాహన చేసుకుంటారని పాఠశాలకు సరఫరా చేయబడినటువంటి వివిధ డిజిటల్ పరికరాలను ఉపయోగించుకొని బోధన చేయాలి అని దాని ద్వారా పాఠశాలలు పాఠశాల విద్య మరింత బలోపేతం అవుతుంది అని అన్నారు. జిల్లా డిజిటల్ రిసోర్స్ పర్సన్స్‌గా డి. తులసిరాం (ఎస్ ఏ ఇంగ్లీష్), కే. ఉశన్న (ఎస్ ఏ ఇంగ్లీష్), కే. రాజు (ఎస్ ఎ సోషల్ స్టడీస్), ఈ. విజయేష్ (ఎస్ ఏ సోషల్ స్టడీస్) ఈ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
## - సిఐ అజయ్ కుమార్

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 18 సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సిఐ అజయ్ కుమార్ అన్నారు.పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్య వక్తగా హాజరై మాట్లాడినారు. చాలా మంది విద్యార్థులు, యువకులు మత్తుకు బానిస అవుతున్నారని, మత్తుకు బానిస



అయితే భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి మంచి అలవాటులను పెంచుకొని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా గంజాయి సేవిస్తే తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. గంజాయి అనే మత్తుపదార్థం ను మొదట సేవించినప్పుడు గమ్మత్తుగా ఉంటుందని, దానికి అలవాటు పడితే మన ఆరోగ్యం పాడవుతుందని అన్నారు. ఈ మత్తుకు అలవాటు పడిన వారి జీవితాలు సర్వనాశనం అయినాయని గుర్తు చేసినారు. విద్యార్థుల జీవితం భవిష్యత్తులో బంగారుమయం కావాలంటే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, ఎక్సైజ్ ఎస్ఐ అభిషేక్, అడిషనల్ ఎస్ఐ జ్యోతిమని, బజరంగ్ దళ్ జిల్లా అధ్యక్షులు ప్రణయ్, పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో
# ఆల్ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**మంచిర్యాల టౌన్, నవంబర్ 18,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణ బైపాస్ రోడ్ లో గల ఆల్ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్



విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో ప్రతిభ కనబరిచారు. స్థానిక సింగరేణి క్లబ్ లో జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే పోటీల్లో పాఠశాల విద్యార్థులు 9 మెడల్స్ సాధించారు అని పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు. వీటిలో ఒక గోల్డ్, రెండు సిల్వర్, ఆరు బ్రౌంజ్ మెడల్స్ ఉన్నాయి. పాఠశాల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు శారీరక దృఢత్వం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అభినందించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్

**నిర్మల్ ప్రతినిధి నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని రాజుర గ్రామంలోజిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్. ఆకస్మికంగా తనిఖీచేసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, కొనుగోలు తీరును పరిశీలించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గల వసతులను పరిశీలన చేసారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేస్తూ, సంబంధిత రిజిస్టర్లు అన్నింటినీ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. మన్మద్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, అధికారులకు పలు కూలీలకు సూచనలు చేసారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసారు. ఈ సందర్భంగా రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి, ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు.

## జడ్పిహెచ్ఎస్ కౌటాల బడి పిల్లలకు
# ఉచిత కంటి పరీక్ష శిబిరం

**కౌటాల ,18 నవంబర్ ,సూర్య మేజర్ న్యూస్**

ఆరోగ్యవంతమైన యువతే దేశానికి వెన్నుముక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీ సీతారాం. జెడ్పిహెచ్ఎస్ కౌటాల పాఠశాలలో బడి పిల్లలకు డాక్టర్ జగన్మోహన్ చేత ఉచిత కంటి పరీక్షలు మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సీతారాం పాల్గొని



బడి ఈడు పిల్లలు శుభ్రత కలిగి మంచి ఆహారపు అలవాట్లను కలిగి ఉండాలని తద్వారా వారి ఆరోగ్యము పటిష్టంగా ఉండి వారి లక్ష్యాలను చేరుకోవడానికి అనుకూలంగా ఉంటుందని ఉద్ఘాటించారు. సర్వేంద్రియానామ్ నయనం ప్రధానం అన్నట్లుగా ఇంద్రియాలలో కెల్లా అత్యంత ముఖ్యమైన ఆవశ్యకమైన ఇంద్రియము కళ్ళను సంరక్షించుకోవడంలో విద్యార్థులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ హైందవ సేవా సంస్థ కరీంనగర్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జగన్మోహన్ కంటి పరీక్షల అనంతరం ఉచితంగా కంటి అద్దాలను వితరణ చేశారు. అదేవిధంగా ఈ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పారితోషికాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణ సింగ్ తో పాటుగా ఉపాధ్యాయులు మార్త రమేష్ నరసింహ చారి ఏసు మని సంధ్యారాణి సింధు, రైసమ్మద్ లతో పాటుగా మెడికల్ ఆఫీసర్ శ్రీమతి నవత, డాక్టర్ పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ వర్కర్లకు జనరల్ అసిస్టెంట్
# కేటగిరి-1గా క్రమబద్ధీకరిస్తూ లెటర్లు

**మందమర్రి, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

గడిచిన 2024 సంవత్సరంలో మైన్స్, డిపార్ట్‌మెంట్స్ నందు 190/240 మాస్టర్స్ పూర్తి చేసిన బదిలీ వర్కర్లకు ఏరియా వారీగా 65 మందికి జనరల్



అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరణ చేస్తూ సింగరేణి యాజమాన్యం లేటర్లు అందజేయనుంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పనిచేస్తున్న నలుగురు మహిళా బదిలి వర్కర్ ఉద్యోగులకు జనరల్ అసిస్టెంట్ పదోన్నతి ఆఫీస్ ఆర్డర్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా పదోన్నతి పొందిన ఉద్యోగులను అభినందించారు. ఇకముందు కూడా ఇదే ఒరవడితో నిబద్ధతో పని చేసి సంస్థ నిర్దేశించిన లక్ష్యాల్లో ప్రతి ఒక్కరు భాగం కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో



ఎస్.ఓ.టు జి.ఎం జి.లలిత్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎస్కే ఏజెంట్ ఎండి ఖాదిర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, ఏఐటీయూసీ జిఎం కార్యాలయ పిట్ సెక్రటరీ గీతిక పాల్గొన్నారు.

## కెకె ఓసిపి లో 11 మందికి పదోన్నతి ఆర్డర్లు

కెకె ఓసిపి లో పనిచేస్తున్న 11 మంది బదిలి వర్కర్ ఉద్యోగులకు జారి చేసిన జనరల్ అసిస్టెంట్ పదోన్నతి ఆఫీస్ ఆర్డర్లను ప్రాజెక్ట్ అధికారి ఎం మల్లయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్ వెంకటవంశీధర్, ఇన్‌ఛార్జ్ మేనేజర్ శ్రీధర్ గౌడ్, సీఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు ఎస్ రమేష్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మర్రి కుమారస్వామి పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి, మహిళా–శిశు సంక్షేమ, విద్య, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు,, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు పని కల్పించేందుకు అవసరమైన పనులు గుర్తించేందుకు గ్రామ సభలు నిర్వహించి, పనులను ఎంపిక చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టవలసిన పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు, త్రాగునీరు, బాలబాలికలకు ప్రత్యేక మూత్రశాలల నిర్మాణాలు, భవన మరమ్మత్తులు, బ్లాక్ బోర్డులు, ఫ్యాన్లు ఏర్పాటు వంటి పనులను త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలు, భవనాల నిర్మాణాలు, వసతుల కల్పన పనులు త్వరగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, విద్యా శాఖ అధికారులు, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## చలి పంజా - కూలీలకు ఇబ్బందులు

**సిరికొండ నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్** రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పడిపోవడంతో మండల వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది. తెల్లవారుజామునుంచే దట్టమైన పొగమంచు కురుస్తుండటంతో రైతులు, కూలీలు, వ్యాపారులు భారీగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



ఉదయం 8 గంటల వరకూ పొగమంచు వీడకపోవడంతో పనులు దాదాపు నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. చలి గాలులు వేగం పెంచడంతో గ్రామాల్లో జనజీవనం స్తబ్దంగా మారింది. చలి తాకిడికి చిన్నా పెద్దా ముసుగులు, స్వెట్టర్లు, జెర్కిన్లు ధరించాల్సి వస్తోంది. రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోవడంతో ప్రజలు ఇళ్ల ఎదుట మంటలు వేసుకుని వేడి చేరుతున్నారు. మండలంలో గతంలో లేని విధంగా ఈసారి చలి తీవ్రత అధికమవుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు సుమారు 14, డిగ్రీలకు పడిపోవడంతో జనాలకు చలికాలం ఇబ్బందికరంగా మారింది.

## ఆశ్రమ పాఠశాలలో పర్యవేక్షణకు ఐటిడిఏ పల్స్

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాల పర్యవేక్షణకు ఐటిడిఏ పిఓ యువరాజ్ మర్మాట్ పేర్కొన్నారు, ఈరోజు ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్లోని పీఎంఆర్సి భవనం యందు ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుల వసతి గృహ అధికారులు ఏటిడిఎతో సమావేశంలో పర్యవేక్షణ యాప్ ఐటీడీఏ పల్స్ ను ఆవిష్కరించారు, ఆశ్రమ పాఠశాలలో అందిస్తున్న రోజువారి మెనూ వివరాలతో ఫోటో ను అప్లోడ్ చేయడం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న భోజనం వివరాలు మరియు ఉపాధ్యాయుల పనితీరు



తరగతి గదుల బోధనా అంశాలు తెలుసుకోవచ్చు అని అన్నారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు, వచ్చేవారం నుండి అన్ని కేటగిరీల ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తామని పదవ తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని ప్రతి విద్యార్థి పై దృష్టి సారించాలని కోరారు, విద్యార్థులకు శుద్ధ జలము త్రాగుటకు అందించే విధంగా ఆరో ప్లాంట్ ద్వారా అందించాలని పనిచేయని వాటికి వెంటనే మరమ్మత్తులు చేయాలని విద్యార్థులకు అందిస్తున్న నీటి నాణ్యత తీసి రోజువారి వివరాలు అందించాలని ఆదేశిస్తూ నీటి నాణ్యతను తెలుసుకొనే టిడిఎస్ పరికరాలని ప్రధానోపాధ్యాయులకు అందించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాల డీడీలు, ఆర్ సి ఓ, ఏటీడీవోలు, ఏ సి ఎం ఓ లు, జి సి డి ఓ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం కోసం శ్రద్ధ

**- రిమ్మ ఆశ్రమ పాఠశాలలో పరిశీలన**

**సిరికొండ, నవంబర్ 18 సూర్య మేజర్ న్యూస్** రీమ్మ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతపై మంగళవారం ఆదివాసీ నాయకులు సమీక్ష నిర్వహించారు. జిల్లా ఆదివాసీ తుడుం దెబ్బ అధ్యక్షులు పెందోర్ దాదిరావు, ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు పెందోర్ మహేందర్ పాఠశాలను సందర్శించి వంటశాల, భోజన వసతులను పరిశీలించారు. భోజనాన్ని స్వయంగా రుచి చూసిన నేతలు



విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఇంత శుభ్రంగా, రుచికరంగా భోజనం తయారు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం ఇంత శ్రద్ధ చూపడం అరుదని, ఇక్కడి భోజనం ఇంటివారి ప్రేమతో తయారైనట్టుందని వారు అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా భోజనాన్ని అందిస్తున్న వార్డెన్ రవీందర్ కృషిని నేతలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు కుమరం యాదోరావ్, తుడుం దెబ్బ మండల సలహాదారులు పోయం భారీక్ రావ్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు కుమరం జైతు, మెస్రం, మోతిరం, పూసం ఇస్రు, తోడసం సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## సకినాపూర్ లో ఎన్ సి సి క్యాంప్


**తలమడుగు నవంబర్ 18 సూర్య మేజర్ న్యూస్:** విద్యార్థుల దశలోనే సేవా దృక్పథం నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని తలమడుగు కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్ అన్నారు.



తలమడుగు మండలంలోని సకినాపూర్ గ్రామంలో తలమడుగు జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (ఎన్ సి సి) శిబిరాన్ని మంగళవారం ప్రిన్సిపల్ ప్రారంభించారు. ఏడు రోజులపాటు ఈ గ్రామంలోని పరిశుభ్రతపై మొక్కల పెంపకానికై ఆరోగ్య సూచనలు విద్యార్థులందరూ వాలంటీర్లుగా సేవలందిస్తూ అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి ప్రోగ్రాం అధికారి లింగన్న, కళాశాల అధ్యాపకులు రమేష్, పాపయ్య, శ్రీనివాస్ గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుల దురహంకార హత్యపై తహశీల్దార్‌కు వినతిపత్రం

**వాంకిడి ,నవంబర్ 18,సూర్య మేజర్ న్యూస్:** కొమురంభీం జిల్లా దహెగాం మండలం గెర్రె గ్రామంలో ఆదివాసీ మహిళ తలండి శ్రావణి(21)పై జరిగిన కుల దురహంకార హత్యకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్‌డివైఎఫ్ఐ, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు దుర్గం దినకర్ (కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి) ఆధ్వర్యంలో మంగళవారం వాంకిడి మండల తహశీల్దార్ డి. కవితకు వినతిపత్రం సమర్పించారు. గర్భిణీ అయిన శ్రావణిని అక్టోబర్ 18న ఆమె మామ శివార్ల సత్తయ్య, కుమారుడు కుమార్, పెద్ద కోడలు కవితలు పథకం ప్రకారం గొడ్డలితో దారుణంగా హత్య చేసినట్టు ఆరోపించారు. శ్రావణి భర్త శేఖర్ అత్తమామలను అదవికి తీసుకెళ్లి హత్యకు సహకరించినట్లు అనుమానం వ్యక్తమైంది. హత్యకు గురైన శ్రావణితో పాటు కడుపులో ఉన్న శిశువు మరణించడంతో రెండు హత్యల కేసులు నమోదు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్‌లో అందరి పేర్లు చేర్చి, అట్రాసిటీ కేసు పెట్టాలని, నిందితులకు జీవితఖైదు విధించాలని కోరారు. శ్రావణి కుటుంబానికి రూ. 25 లక్షల నష్టపరిహారం, 5 ఎకరాల భూమి, పోలీసు రక్షణ కల్పించడంతో పాటు సత్తయ్యకు ఉన్న ప్రభుత్వ భూమిని కుటుంబానికి అప్పగించాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ వేగవంతం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ తక్షణం గ్రామాన్ని సందర్శించాలని, గ్రామంలో మరియు జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు నిఖిల్, తిరుపతి, సందీప్, మహేష్ పాల్గొన్నారు.



## చలో ఉట్నూర్ ఆదివాసీల ధర్మయుద్ధం పోస్టర్ల విడుదల

**జన్నారం, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్ :** ఈనెల 23న చలో ఉట్నూర్ ఆదివాసీల ధర్మ యుద్ధం కు సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం జన్నారం ప్రెస్ క్లబ్ లో విడుదల చేశారు. చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే నినాదంతో చలో ఉట్నూర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆదివాసీ నాయకులు పేర్కొన్నారు. పోస్టర్లను విడుదల చేసిన ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఈ చలో ఉట్నూర్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆదివాసీలు తరలి రావాలని కోరారు. విడుదల చేసిన వారిలో పూసం సోనేరావు, సిడం ఖాలీ, మందాడీ నానేశ్వర్, దుర్వ యశోదరావు, దుర్వబ్ గంగు పటేల్, ఆత్రం మహేష్, పెందోర్ రాజేష్, అడప లొద్దు, కుర్సెంగా శ్రీనివాస్, సోయం కిరణ్, ఆత్రం రమేష్, ఆత్రం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ ను

# కలిసిన నాయకులు

**కాసిపేట, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్ :** కాసిపేట మండలంకు చెందిన పోలవేణి పోషన్న యాదవ్ జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాను ఎన్టిపిసి జ్యోతిభవన్లో మర్యాదపూర్వకం కలిశారు. అనంతరం అతనితో పలు విషయాలు చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కిషోర్ యాదవ్ గోపు ఐలయ్య యాదవ్ చెల్వారు సతీష్ బొడ్డు రమేష్ కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు జామెంట్రీ బాక్స్ పంపిణీ

**లక్షెట్టిపేట, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని వెంకట్రావుపేటలో యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు జామెంట్రీ బాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే జామెంట్రీ బాక్స్ అందించిన ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ ఇన్చార్జి బియ్యాల దినేష్ మాట్లాడుతూ చదువనేది ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యం. చదువు మన జీవితంలో వెలుగును నింపుతుంది. చదువు పేదరికం పరిష్కరిస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థులను ప్రోత్సహించాలి వారికి మా వంతు సహాయం చేయాలనే ఉద్దేశంతో జామెంట్రీ బాక్స్ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఆర్.టి.ఏ మెంబర్ అంకతి శ్రీనివాస్ గారు, గడ్డం మహేష్, తోట రవీందర్, వంశీ, సాయి, వాసు, ఫౌండేషన్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.



## చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

**లక్షెట్టిపేట, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

ఛలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు దమ్మ నారాయణ మాలలకు పిలునిచ్చారు. మంగళవారం పట్టణంలోని విశ్రాంతి భవన ఆవరణలో మాలల రణభేరి సభ వాల్ పోస్టర్లను మాల మహానాడు సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఈ నెల 23న జరిగే మాలల రణభేరి సభను విజయవంతం చేయాలనీ, మాలల హక్కుల సాధనకై జరిగే చలో హైదరాబాద్




కార్యక్రమం నిర్వహిస్తున్నమ్మన్నారు. పెండింగ్ లో ఉన్న ఎస్సీ స్కాలర్షిప్, ఫీజు రియంబర్ మెంట్ లు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. మాలల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యికోట్లు నిధులు కేటాయించాలని, పెరిగిన జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు 24 శాతం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాలెం చిన్నన్న, భూపెల్లి మల్లేష్, దొంత నర్సయ్య, భైరం లింగన్న, తొగరు రాజు, మినుముల శాంతి కుమార్, దొండ ప్రభాకర్, గరిసే రవీందర్, కోడి మల్లేష్, బొల్లెడ్ల విజయ్, మినుముల జనార్ధన్, పెండెం సత్తయ్య, వేముల ప్రేమ్ సాగర్, మగ్గిడి సాయి తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించాలని

## రైల్వే జీఎంకు ఎమ్మెల్యేల వినతి

**కాగజ్నగర్, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) రైల్వే స్టేషన్ కు సంబంధించిన పలు అభివృద్ధి పనుల గురించి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవకి వివరించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. హైదరాబాద్ లోని రైల్ నిలయంలో ఈ రోజు మంగళవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవని మర్యాద



పూర్వకంగా కలిసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మరియు ముధోల్ శాసన సభ్యులు రామారావు పటేల్ ఈ సందర్భంగా సిర్పూర్(టి) రైల్వే స్టేషన్ కు సంబంధించి పలు అభివృద్ధి పనుల విషయమై ఆయనకు వివరించడం జరిగింది. సిర్పూర్ స్టేషన్ లో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని, భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ ను సిర్పూర్ (టి) వరకు పొడిగించాలని కోరడం జరిగింది. అలాగే కాజీపేట బల్లార్షా మధ్య నడిచే బల్లార్షా ఎక్స్ ప్రెస్ కు సిర్పూర్ టౌన్లో హాల్టింగ్ కల్పించాలని, దక్షిణ్ ఎక్స్ ప్రెస్ కు కూడా అదనపు హాల్టింగ్ కల్పించాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన రైల్వే జనరల్ మేనేజర్ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అంబులెన్స్ లో ప్రసవించిన గర్భిణీ స్త్రీ,తల్లి బిడ్డ క్షేమం

### -ఆపత్కాలంలో ఆపద్బాంధవుడిలా మారిన ఈఎంటి లక్ష్మణ్ పూజారి

**భైంసా రూరల్,నవంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**



ముథోల్ మండలం పిప్రి గ్రామానికి చెందిన సారిక అను మహిళా పురిటి నొప్పులతో బాధపడుతున్న సమయంలో స్థానికులు108 అంబులెన్స్ కి ఫోన్ చేశారు. బాధిత మహిళను అంబులెన్స్ లోకి చేర్చుకుని వచ్చె సమయంలో దెగాం గ్రామ సమీపంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడం తో ప్రసవం అయ్యే అవకాశం ఉందని గ్రహించిన ఈఎంటి లక్ష్మణ్ పూజారి అంబులెన్స్ లో ప్రసవం చేయడం జరిగింది. బాదిత మహిళా పండంటి మగ బిడ్డను కనడం జరిగింది. తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్నారు అని తెలపడంతో బాధిత కుటుంబ సభ్యులు అంబులెన్స్ సిబ్బంది అయిన ఈఎంటి లక్ష్మణ్ పూజారి,పైలట్ గంగాధర్ కు ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## కలెక్టర్ కు జాతీయస్థాయి అవార్డ్ రావడం హర్షణీయం

### -తహసీల్దార్ దిలీప్ కుమార్

**లక్షెట్టిపేట, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు జాతీయస్థాయి అవార్డు రావడం హర్షణీయం అని స్థానిక తహసిల్దార్ దిలీప్ కుమార్ మంగళవారం



స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా పట్ల కలెక్టర్ కు ఉన్న అంకిత భావాన్ని ఈ అవార్డు తెలియజేస్తుందన్నారు. కలెక్టర్ తన సమయస్ఫూర్తితో అహర్నిశలు కష్టపడి జిల్లాను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రావణి, ఆర్ఐలు శ్రీలత, సునీత, సీనియర్ అసిస్టెంట్ నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

### 'జీవితానికి అవును, మాదకద్రవ్యాలకు వద్దు అని చెప్పండి'

**మందమర్రి, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

మాదకద్రవ్య రహిత జీవనశైలిని ప్రోత్సహించడమే లక్ష్యంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. నిషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా "సే నో టు డ్రగ్స్ అండ్ యస్ టు లైఫ్" నినాదంతో మంగళవారం చేపట్టిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞలో వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని,



డ్రగ్ అమ్మకం, కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని మెప్మా, మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ ఏం సుమతి, రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ ఏ రాణి, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ఈ వసంత్, హెల్త్ అసిస్టెంట్ యం ఏ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు విమల రాణి, పున్నం చందర్, వినయ్ శామ్యూల్, బి ప్రదీప్ ఆయుర్వేదిక్ డాక్టర్ జి నీరజ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి శ్యాంబాబు, సిస్టం మేనేజర్ సిస్టమ్ అసిస్టెంట్ వి ప్రభాకర్ రెడ్డి, ఎం.ఐ.ఎస్. ఆపరేటర్ ఈ కుమార్ తదితర మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిక

**కౌటాల ,18 నవంబర్ ,సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని తాటిపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ సోయా సురేష్ , మాజీ వార్డ్ మెంబెర్స్ కడతి శుక్రు జీ, ఫుల్మేర్ ఫకిరా, మాడావి వత్తు జీ, ఆరే సంఘం గౌరవ అధ్యక్షులు తంగడే ఉద్దవ్ పటేల్ , బడగే ఎడ్డి పటేల్, భలేపల్లి ఉప సర్పంచ్ ఠాకూర్ బండు, వార్డ్ మెంబెర్స్ నికోడ్ రఘునాథ్ తో పాటు 40 మంది మాతాజీ ట్రస్ట్ సభ్యులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



## ఎన్విరాన్మెంట్ అధికారికి వినతి పత్రం

**రామకృష్ణాపూర్, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ ఆర్కె - 4 గడ్డ శాంతినగర్ కాలనీ సమీపంలోని ఆర్కె ఒ సి ఫేస్ - 2 పనులు ప్రారంభం కోసం డిసెంబర్ 3 వ తేదీన ప్రజాభిప్రాయ సేకరణ ఉంది, ఫేస్ - 1 శాంతినగర్ కాలనీ వాసులు బాంబుల బ్లాస్టింగ్ కి కాలనీలో ఇల్లుల గోడలు పగిలిపోయాయి కూలిపోయాయి దుమ్ము కి అనారోగ్య బారిన పడ్డారు కావున ఫేస్ - 2 తో ఇబ్బంది పడకుండా మాకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లులకు నష్టపరిహారం ఇస్తే మేము ఇక్కడ నుండి వెళ్ళిపోతామని ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నిజామాబాద్ కి వినతి పత్రం సమర్పించారు జరిగింది.



## రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ పోటీలలో మందమర్రి విద్యార్థుల ప్రతిభ

### ఎస్సై రాజశేఖర్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం

**మందమర్రి, నవంబర్ 18, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సిసి నస్పూర్ లో సీనియర్ జర్నలిస్టు స్వర్గీయ మునీర్ జ్ఞాపకార్థం ఆదివారం నిర్వహించిన ఐదోవ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీలలో మందమర్రి పట్టణానికి చెందిన విద్యార్థులు పలు విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి పలు అవార్డులు సాధించారని మాస్టర్ జెట్టి కృష్ణ తెలిపారు. సోమవారం మందమర్రి పట్టణ సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్ చేతుల మీదగా బహుమతులను



అందజేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ ఐ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని, చిన్న వయసు నుండే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దిన మాస్టర్ జెట్టి కృష్ణ మాట్లాడుతూ కుంపు కరాటే విద్య నేర్చుకోవడం వల్ల విద్యార్థులు, మానసికంగా, శారీరకంగా, ఆత్మస్థైర్యం కోల్పోకుండా మనోధైర్యంగా ఉంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి కుంపు పోటీలలో తమ ప్రతిభను ప్రదర్శించిన లక్ష్మీ నరసింహ, మనోవర్ధన్, శ్రీకృతి, నయన్ తేజ్, అన్మిష, వినీత్ నందన్ లు ప్రథమ బహుమతులు దక్కించుకున్నారని, శ్రీ హర్షిత్, అవినాష్, ఉదయ్ కిరణ్, శ్రీ హర్ష, ధ్రువం తేజ్, హర్షిత్ ద్వితీయ బహుమతి సాధించారని జశ్విత , విజ్ఞాన శ్రీ, వర్షిత్ పవన్, కార్తికేయ లు తృతీయ బహుమతి గెలుచుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన జెట్టి కృష్ణ ను విద్యార్థుల తల్లి దండ్రులు అభినందించారు.

### పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు

## పవేశపెట్టాలని ప్రధాని కి బహిరంగ లేఖ

**మంచిర్యాల టౌన్,నవంబర్ 18,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణంలో బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ లో మంగళవారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణ కోసం పార్లమెంట్లో ప్రవేశపెట్టి, రాజ్యాంగ సవరణ చేసి 42% రిజర్వేషన్ల కు రాజ్యాంగం బద్దంగా చేయాలని విజ్ఞప్తి చేస్తూ ప్రధాని మోడీ కి బహిరంగ లేఖ రాసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 130 సార్లు రాజ్యాంగ సవరణలు చేశారు అన్నారు. అలాగే ఏ ఉద్యమం లేకుండానే అగ్రకులాలకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103ను ఐదు రోజుల్లో సవరణ చేసి 10% ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం 40 సంవత్సరాలుగా బీసీలకు విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యమాలు చేస్తున్న బీసీలకు ప్రజాస్వామ్య వాటా ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ ను గుర్తించి 42 శాతం రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి బిజెపి బీసీల పక్షాన నిలబడాలని కోరుకుంటున్నాం అన్నారు.లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుమ్ముల శ్రీనివాస్, గజెల్లి వెంకటయ్య, అందే సంతోష్ బాబు, ఏదునూరి రమేష్, మంచర్ల సదానందం, చంద్రమౌళి, అంకం సతీష్, శాఖ పురం భీమాసేన్, పెద్దపెల్లి సూరయ్య, నియాజ్, దొమ్మటి అర్జున్, జి సంతోష్, కరే లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

